నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | సోమవారం 20 నవంబర్ 2023 www.ntnews.com

దటీజ్ తెలంగాణ

2014కు ముందు తెలంగాణలో డజన్ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా లేవు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ సర్కారు పదేండ్లలో వాటిని 250కి పెంచింది. వీటన్నింటినీ జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నది. దాదాపు 1.4లక్షల మంది ఈ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్నారు.




సంక్షేమం

ఎస్టీలకు రిజర్వేషన్లు

ఏండ్లుగా వివక్షకు గురవుతున్న గిరిజనులకు కూడా సమానావకాశాలు లభించాలన్న ఉద్దేశంతో జనాభా ఆధారంగా రిజర్వేషన్ కోటాను 10 శాతానికి తెలంగాణ సర్కారు పెంచింది. ఈ మేరకు చెల్లప్ప కమిషన్ చేసిన సిఫారసులతో జీఓ నెంబర్ 33 జారీ చేసింది..

పథకం ప్రారంభం
2022

మనమే నెంబర్ 1



# సాగునీరు పుష్కలం


తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ జలమాగాణం అయ్యింది. కాళేశ్వరం ప్రాజెక్టును మూడేండ్లలోనే పూర్తిచేశారు. అప్పటివరకూ గోదావరి నుంచి 90 టీఎంసీలను కూడా పూర్తిస్థాయిలో వాడుకోలేని దుస్థితి నుంచి నేడు గరిష్ఠంగా 400 టీఎంసీలకు పైగా వినియోగించుకొనే స్థాయికి చేరుకొన్నది తెలంగాణ. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో కాకతీయ కాల్వ చిట్టచివరి భూముల వరకు గోదావరి జలాలు అందడం, పాలమూరులో కృష్ణా నదిపై నిర్మించిన నాలుగు ప్రాజెక్టులతో 8 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 3.65 లక్షల ఎకరాలు, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ సాయంతో మరో రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది.

తొమ్మిదిన్నరేండ్లలో వ్యవసాయానికి సాగునీరులో మార్పు ఇది

2014: **62** లక్షల ఎకరాలు
2023: **1.4** కోట్ల ఎకరాలు
పెరుగుదల: **126%**

విశేషం: 2004-14 కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు రూ. 38 వేల కోట్లు ఖర్చు చేస్తే, 2014-21 వరకు తెలంగాణ ప్రభుత్వం చేసిన వ్యయం రూ. 1.69 లక్షల కోట్లు (పెరుగుదల 345 శాతం). ప్రాజెక్టులపై తెలంగాణ సర్కారు పెట్టిన ఖర్చు.. ఏడు ఈశాన్య రాష్ట్రాల మొత్తం బడ్జెట్‌కు సమానం.

తెలంగాణలో సాధించిన కొత్త ఆయకట్టు (ఎకరాల్లో) రిజర్వాయర్ల వారీగా..





మొత్తం **1,571,050**

# కరెంటు ఫుల్లైంది.. గిరాకీ డల్లైంది!

కోట రవి. నాలుగు పదుల వయసున్న ఓ మెకానిక్. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట వాసి. ఊరిలోని శ్రీసాయిబాబా మోటరు రీవైండింగ్ కమ్ వెల్డింగ్ వర్క్ షాప్ యజమాని. ఒకప్పుడు చేతినిండా పని, పొద్దస్తమానం గిరాకీ, మోటర్ల రిపేర్లతో క్షణం తీరిక లేకుండ ఉంటుండే. అటువంటి రవి జీవితం బీఆర్ఎస్ సర్కారు వచ్చాక డీలా పడింది. ఎవుసానికి 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చుడుతోని మోటర్ల కాలుడు లేదు. మెకానిక్‌లకు గిరాకీ లేదు. ఉపాధి కోల్పోయిన తనలాంటి మెకానిక్‌లను ఆదుకోవాలని ఆయన సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తూ 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ప్రతినిధితో ముచ్చటించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

... ఇల్లెందుల దుర్గాప్రసాద్

మోటర్లు కాలుడు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడు లేదు


తన మెకానిక్ షాపులో కోటరవి

ఇప్పుడంటే ఇట్లున్న గానీ.. కాంగ్రెస్ హయాంల మా బతుకులు మస్తు ఉంటుండె. ఈ చుట్టుపక్కల ఊర్లల్లో పెద్దపెద్ద నాయకుల కంటే మనకే ఎక్కువ ఫాలోయింగ్ ఉంటుండె. అప్పట్లో మా ఇంట్ల ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. అందుకే టెన్త్ క్లాస్ అయిపోంగనె పై చదువులకు పోకుండ వర్క్ షాపుల చేరిన. 1999ల వైండింగ్ పని నేర్సుకున్న. అనుభవం సాధించినంక సొంతంగా వర్క్ షాపు పెట్టిన. మోటర్లు, పంపు సెట్లు, బుష్ సామాను రిపేర్లతోని 24 ఏండ్ల సంది ఈ ఫీల్డుల ఉన్న. కాంగ్రెస్ కాలంల కరెంటు ఎప్పుడచ్చేది, ఎప్పుడు పోయేది తెల్వకుంటుండె. కాకపోతే రీవైండింగ్ కోసం మోటర్లు క్యూల ఉంటుండె. కరెంటు సరిగ ఉండకపోవుడు, వచ్చినప్పుడు నాసిరకం సప్లయ్ తోటి వ్యవసాయ పంపు సెట్లు కాలిపోవుడు అప్పుడు కామన్‌గ ఉండె. దినాం మినిమం ఒకట్రెండు మోటర్లు రీవైండింగ్ చేసెటోల్లం. ఒక్కోసారి నెలకు లక్ష రూపాయల దాకా గిరాకీ అయ్యేది. కేసీఆర్ సర్కారు వచ్చినంక పొలాలకు పారుకాలు పెరిగినయి. త్రీఫేజ్ కరెంటు నిరంతరం ఉంటున్నది. ఇగ మోటర్ల రిపేర్లు చాలా అంటే చాలా తగ్గినయి.

### పనే ఉంటలేదు...

కేసీఆర్ సారు పాలనలో పంటలు మంచిగ పండుతున్నయి. మాకు మాత్రం పని లేక రాబడి పురాత పడిపోయింది. ఒక్కో నెలలోనైతే జీతాలు, మడిగె కిరాయిలు కూడా ఎల్లుత లెవ్వు. మంచి వోల్టేజి కరెంటు వల్ల పంపుసెట్లు మొరాయిస్తలెవ్వు. మాకు పని, ఆదాయం తగ్గాయి. మా అసొంటి వాళ్ల సంక్షేమం గురించి ఆలోచించుడు కేసీఆర్ సార్‌తోనే అయితది. మాకు ప్రత్యామ్నాయం చూపాలె.



ఇదొక్క కోట రవి అంతరంగమే కాదు. తెలంగాణలో ఈ మూల నుంచి ఆ మూల వరకు ఎక్కడైనా ఇవే విజ్ఞప్తులు వినబడుతున్నయి. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 23 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు నాణ్యమైన విద్యుత్ ఉచితంగా పొద్దస్తమానం అందుతున్నది. ఇంధన శాఖ పరిపుష్టికి కడపటి బడ్జెట్‌లో రూ.12,727 కోట్లు కేటాయించడం సర్కారు నిబద్ధతకు ప్రతీక.



### కేసీఆర్ పాలనలో సజావుగా వ్యవసాయం

మూడున్నర ఎకరాల చొప్పున వరి, పత్తి, మొక్కజొన్న మొత్తం 10.5 ఎకరాలల్ల వేసిన. వ్యవసాయం సజావుగా సాగుతున్నది. కాళేశ్వరం జలాలు, పంటల కడుపు నిండ నాణ్యమైన కరెంటుతో వ్యవసాయానికి మంచి రోజులు వచ్చినయి. ఈ ఫసల్ల (ఈ పంట సీజన్‌లో) ఒక్కసారి కూడా మోటరు సతాయించలె. ఇగ రీవైండింగ్ వర్క్ షాప్‌లతో పనెక్కడిది?

**-ఏలేటి రాజిరెడ్డి, మాచాపూర్, చిన్నకోడూరు మండలం, సిద్దిపేట జిల్లా**

### సెల్‌ఫోన్ ఛార్జింగుకైనా కరెంటు ఉండకపోతుండె

నాకు మూడున్నర ఎకరాల పొలం ఉన్నది. కరెంటు కోతలు, నీళ్ల కరువు, మోటర్లు కాలిపోవుడు వంటి కష్టాలు కేసీఆర్ జమానాలో పూర్తిగా తొలిగిపోయినయి. బ్రహ్మాండమైన త్రీఫేజ్ కరెంటు, పుష్కలమైన ఊటలకు ఊతంగా కాళేశ్వరం, మల్లన్నసాగర్ నీటి పారుదలతో బీఆర్ఎస్ సర్కారు ఎవుసానికి మద్దతు ఇస్తున్నది. మా అసొంటి రైతులను కంటికి రెప్పలా కాపాడుతున్నది.

**-గూడెపు దేవేందర్, రైతు, మొర్రాయిపల్లె, రాజన్న సిరిసిల్ల జిల్లా**

సోషల్ యాంగిల్




భవిష్యత్తుకు బాటలేసి
కలలు తీర్సి.. కన్నీళ్లు తుడ్సి
బత్కులు మార్సిన కథలు జెప్పాల్నంటే
అక్షరాలు సాలయ్..
లక్ష ఏళ్లు వడుతయేమో
పెద్దసార్ను మరువాల్నంటే..
దటీజ్ కేసీఆర్.

నెంబర్ 1 @ తెలంగాణ

ధాన్యం ఉత్పత్తి..
డాక్టర్ల ఉత్పత్తి..
కాలేజీల ఉత్పత్తి..
పథకాల ఉత్పత్తి..
పరిశ్రమల ఉత్పత్తి..
తలసరి ఉత్పత్తిలో..
నెంబర్ 1 @ తెలంగాణ



అటున్న పుల్ల ఇటెయ్యనోడు
యువత పానాలు వోతే నోరెత్తనోడు
మోసగాళ్ల మో'చేతి' నీళ్లు తాగేటోడు
ఆత్మగౌరవ పోరాటంల అడ్డం వడ్డోడు
'జై తెలంగాణ' అని సెయ్యెత్తనోడు
ఇప్పుడేవో ఏషాలెయ్యవట్టె..
ఏందిరా బై గిది!
బత్కులు ఆగం జేసే బాగోతం గాకవోతే..
ఒద్దు.. సాగనంపుదాం
సంక్షేమ సర్'కారు'నే ఆదరిద్దాం.

**-సురేందర్ బండారు**

ఏరియల్ వ్యూ: నారాయణపేట



నారాయణపేటలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు

# గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్య

- రూ.138 కోట్లతో మిషన్ భగీరథ పైపులైన్లు
- నారాయణపేటలో అభివృద్ధి పరుగులు
- హ్యాట్రిక్‌పై బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డి ధీమా

నారాయణపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం దిశగా పావులు కదుపుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నారాయణపేట ప్రధాన రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. కొత్తగా 16 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయించారు. రూ.52 కోట్లతో 315 చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు.

2009లో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీ గెలుపొందగా, 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున నిలబడిన ఎస్.రాజేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించి, ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసి, ఎన్నికయ్యారు. నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా రాజేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అధికార పార్టీలో చేరారు.

... వారధి నవీన్‌కుమార్

### మెడికల్, అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలు

నియోజకవర్గంలో 99 శాతం గ్రామాలకు బీటీ రోడ్లు వేయించారు. నారాయణపేట ప్రధాన రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ప్రభుత్వపరం అయ్యింది. జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరవగా, భవన నిర్మాణానికి రూ.180 కోట్లు కేటాయించారు. రూ.56 కోట్లతో జిల్లా దవాఖాన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రూ.63.65 కోట్లతో నూతన కలెక్టరేట్ భవనం, క్వార్టర్స్ నిర్మాణం జరుగుతున్నాయి. నూతన ఎస్పీ కార్యాలయానికి రూ.38 కోట్ల 60 లక్షలు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి నారాయణపేట అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. రూ.8 కోట్లతో కొండారెడ్డిపల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయించారు.




### 315 చెరువుల్లో పూడికతీత

నియోజకవర్గంలో కొత్తగా 16 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయించారు. రూ.52 కోట్లతో 315 చెరువుల్లో పూడికతీతతో పాటు అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.4కోట్ల 86లక్షలతో 139 పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ కింద రూ.138 కోట్లతో పైపులైన్, ట్యాంకుల నిర్మాణాన్ని పూర్తి చేశారు. ధన్వాడ మండల కేంద్రానికి ప్రభుత్వం పోలీస్ స్టేషన్, బస్టాండ్, డిగ్రీ కళాశాలను మంజూరు చేసింది. రూ.కోటీ 75 లక్షలతో తహసీల్దార్ కార్యాలయం, రూ.50 లక్షలతో చేపట్టిన బస్టాండ్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. రూ.32 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మరికల్ బస్టాండ్‌ను రూ.కోటీ 75 లక్షలతో ఆధునీకరిస్తున్నారు. కోయిల్‌కొండలో బంజారా భవన్ నిర్మాణానికి వెయ్యి గజాల స్థలం కేటాయించారు.

### రూ.68 కోట్లతో చెక్‌డ్యాంల నిర్మాణం

నారాయణపేటలో వైకుంఠధామాల నిర్మాణం కోసం రూ. కోటీ 75 లక్షలు మంజూరయ్యాయి. రూ.30 కోట్లతో కోయిల్‌సాగర్ లెఫ్ట్ కెనాల్ పనులు చేశారు. రూ.68 కోట్లతో చెక్ డ్యాంల పనులను చేపట్టారు. నారాయణపేటలో రూ.2 కోట్లతో అధునాతన లైబ్రరీ భవనం, రూ.4 కోట్ల 50 లక్షలతో గెస్ట్‌హౌస్‌ను నిర్మిస్తున్నారు. నారాయణపేటలో బంజారా భవన్ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశారు.



నారాయణపేట జిల్లా ఎక్లాస్‌పూర్ సమీపంలోని ఎకో పార్కు



### సృజనాత్మకత ఆకట్టుకునేలా

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సృజనాత్మక ఆకృతులు వాహనదారులు, నగరవాసులను ఆకట్టుకుంటున్నాయి. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో సుందరీకరణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాయి. ప్రధాన రహదారుల మధ్య, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ల్యాండ్ స్కేప్‌ను తీర్చిదిద్దడంతో పాటు అనేక చోట్ల వివిధ రూపాల్లో నెలకొల్పిన బొమ్మలు పర్యాటకులు, ప్రకృతి ప్రేమికుల చూపును తిప్పుకోనివ్వకుండా చేస్తున్నాయి.

### సాఫీగా ప్రయాణం..



గతంలో గతుకులు, ఇరుకు రోడ్లతో ప్రయాణం నరకప్రాయంగా ఉండేది. ట్రాఫిక్ జాంలు, అస్తవ్యస్తమైన సిగ్నలింగ్ వ్యవస్థతో వాహనదారులు ఇబ్బందులు పడేవారు. బీఆర్ఎస్ సర్కారు వచ్చాక రోడ్ల అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగింది. ప్రధాన రహదారులతో పాటు చిన్న, చిన్న గల్లీలలో సైతం సీసీ రోడ్లు వేశారు. పెరిగిన వాహనాలకనుగుణంగా చాలా ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ చేశారు. ప్రయాణం సాఫీగా జరిగేలా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టారు. ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, యూ టర్న్‌లతో ఎక్కడా ఆగకుండా అతి తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరుకుంటున్నాం. ఇంత అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మల్లొక్కసారి గెలిపించుకోవాలి. ప్రతిపక్షాల హామీలకు మోసపోకుండా ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటెయ్యాలి.

**- యాంజాల మురళీధర్, జామైఉస్మానియా**

### పేదలకు ఆరోగ్య భద్రత..



నగరవాసులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకున్నది. బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించింది. తెలంగాణకు ముందు అనారోగ్యం చేస్తే గాంధీ, ఉస్మానియా, నిమ్స్ దవాఖానలకే వెళ్లాల్సి వచ్చేది. బీఆర్ఎస్ సర్కారు వచ్చినంక బస్తీ దవాఖానలతో పాటు పీహెచ్‌సీల్లో మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నలువైపులా అధునాతన దవాఖానలను నిర్మిస్తున్నది. ఇవి పూర్తి కావాలంటే. విజన్ ఉన్న కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి ఉండటం ఎంతో అవసరం. పేదలకు ఆరోగ్య భరోసాను ఇస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని మూడోసారి దీవించాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉంది.

**- ఎన్.నాగభూషణం, న్యూబోయిన్‌పల్లి**